



## జనవరి 26న
## పహాడి శ్రీశ్యామ్ మందిరం ప్రాణ ప్రతిష్ఠాపన

చార్మినార్, డిసెంబరు 12 ప్రభాతవార్త : శ్రీ శ్యామ్ దివానే సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన పహాడి శ్రీ శ్యామ్ మందిరం ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం జనవరి నెల 26వ తేదీన జరుగుతుందని సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ కుమార్, రమాకాంత్ గోయల్, అరుణ్ డాకోతియా, అశోక్ సింగానియా, అనిల్ సంఘీలు తెలిపారు. ఘాన్సీబజార్‌లో వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీ శ్యామ్ దివానే సంస్థ సికింద్రాబాద్‌లోని మహేంద్రహిల్స్ లో 2019లో పహాడి శ్రీ శ్యామ్ మందిరం నిర్మాణ పనులు చేపట్టిందని, వచ్చే జనవరి నెల ఇరవై ఆరవ తేదీన మందిరం ప్రాణ ప్రతిష్టాపనను చేయనున్నామని వారు తెలియజేశారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో రూపొందించిన సుందరమైన భారీ శ్రీ శ్యామ్ బాబా విగ్రహాన్ని నగరానికి తీసుకువచ్చి మందిరంలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రతిష్ఠించనున్నామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలోనే శ్రీ శ్యామ్ బాబా అఖండ్ జ్యోతి యాత్రను నగరంలోని అన్ని ప్రాంతాలలో జనవరి నెల 21వ తేదీన నిర్వహించనున్నామని వారు వెల్లడించారు. శ్రీ శ్యామ్ దివానే సంస్థను 2017లో ఏర్పాటు చేశామని అప్పటి నుంచి కమిటి ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు.

## నేటి నుంచి గుండం బాలాజీ బ్రహ్మోత్సవాలు

అల్వాల్, డిసెంబరు 12 ప్రభాతవార్త: నాలుగు శతాబ్ధాలుగా భక్తులు కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దేవుని అల్వాల్ శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు నగర నలుమూలలు నుంచి భక్తులు తరలి వస్తారు. ఈ నెల 13 మంగళవారం నుంచి 17వ తేది శనివారం వరకు బ్రహ్మోత్సవాలు సాగుతాయి. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు పరాంకుశం మాధవాచార్యులు పరాంకుశం కృష్ణమాచార్యులు ప్రధాన అర్చకులు పర్యవేక్షనలో ఉత్సవాలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలులో ప్రధాన ఘట్టమైన స్వామి వారి కల్యాణోత్సవం 15వ తేది గురువారం జరగుతుందని మాధవాచార్యులు పేర్కొన్నారు. భక్తులు ఉత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేద్దాం
### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్



ఛలో ఖమ్మం పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాసాని జ్ఞానేశ్వర్, పి.సాయిబాబా

ధర్నాచౌక్, డిసెంబర్ 10, ప్రభాత వార్త: తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నిర్వహించనున్న ఛలో ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేద్దామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో వారు ఛలో ఖమ్మం బహిరంగ సభ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరగబోయే బహిరంగసభ పై వారు చర్చించారు. ఈ సభను విజయవంతం చేయటానికి డిసెంబర్ 15న గురువారం ఉదయం హైదరాబాద్ జిల్లా (సికింద్రాబాద్, హైదరాబాద్ పార్లమెంటుల) సమావేశం నిర్వహిస్తున్నట్లు సాయిబాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, రాజానాయక్ పాల్గొన్నారు.

## 'ఎగిరిపోయిన పిట్ట' కవితాసంకలనం' గ్రంథావిష్కరణ



గంథాలను ఆవిష్కరిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఎన్.గోపి

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: సాహితీకిరణం, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో కొసరాజు సామ్రాజ్యం సంకలనపరిచిన 'ఎగిరిపోయిన పిట్ట' కవితాసంకలనం, కుమ్మమూరి(పొత్తూరి) సుబ్బాయమ్మ రచించిన 'మహిళోద్ధారకులు' వ్యాససంపుటి ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, సలహాదారు వి.వి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సాహితీవేత్త డాక్టర్ వై.రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.గోపి హాజరై ఈ గ్రంథాలను ఆవిష్కరించగా కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి, సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, గౌరవ సలహాదారు గుదిబండి వెంకటరెడ్డి, కవి, రచయిత రమణ వెలమకన్ని, ఆంధ్రమహిళాసభ ఉపాధ్యక్షురాలు జిఎల్‌కె.దుర్గ, సాహితీవేత్త మరుమాముల దత్తాత్రేయ శర్మ, పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఆత్మహత్యలు అనర్దాలు' అంశంపై కవిసమ్మేళనం జరిగింది.

## నేడు బిజెపి కన్వీనర్ రమేష్‌రాంకు అభినందనసభ

ధర్నాచౌక్, డిసెంబర్ 12, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్‌గా రెండవసారి నియమితులైన రమేష్‌రాంకు నేడు అభినందన సభ ఏర్పాటుచేస్తున్నట్లు ముషీరాబాద్ ఆర్యవైశ్య ఐక్యవేదిక ప్రతినిధులు తెలిపారు. సోమవారం వారు ఒక ప్రకటన చేస్తూ మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు ముషీరాబాద్‌లోని వైశ్య హాస్టల్‌లో ముషీరాబాద్ ఆర్యవైశ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ అభినందన సభ జరుగుతుందని తెలిపారు. ఈ అభినందనసభకు హైదరాబాద్‌జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడం దయాకర్‌గుప్తా, బీజేపీ ట్రేడ్‌సెల్ జాతీయ కన్వీనర్ డాక్టర్ నేతి రాజేశ్వర్‌రావులు హాజరవుతారని తెలిపారు.

## 'నవరస సుమమాలిక' పేరుతో తెలుగు-హిందీ మధుర గీతాలాపన

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: శ్రీకృష్ణ స్వరరాగస్రవంతి సమర్పణలో మధురగాయకమౌళి వైఎస్.రామకృష్ణ నిర్వహణలో 'నవరస సుమమాలిక' పేరుతో తెలుగు-హిందీ మధురగీతాలాపన కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఫ్యూజన్‌ఫోర్ పేరుతో గాయకులు వైఎస్.రామకృష్ణ, సి.రమణమూర్తి, కళ్లేపల్లిమోహన్, బి.రాధాకృష్ణలు పాటలను పోటాపోటీగా పాడి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. గాయనీ గాయకులు వై.సుబ్రహ్మణ్యం, శివరామకృష్ణ, గంటి రామకృష్ణ, కెవి.రావు, రవిశంకర్ ఠాగూర్, కెయి.రాజు, ఎంవికె.రావు, రవికిరణ్, సిహెచ్‌ఎస్‌ఆర్‌కె.శర్మ, కృష్ణమోహన్, అఖిల, ఉమారాంగోపాల్, వీణ, వసంతలక్ష్మి, గంటి శైలజ, సాయిమేఘన, సాయిసింధూర, తుషార నిలయ, రజనీ, రాణీశ్రీరామ్, భార్గవి అద్భుతంగా గానంచేశారు.

హైదరాబాద్ వార్త



# సైనస్‌తో.. సతమతం



*ఈఎన్‌టి ఆసుపత్రిలో పేషెంట్ల రద్దీ..*
*రోజురోజుకు తీవ్రమవుతున్న కచలికారణంగా వైరల్ ఫీవర్లు, ఎన్‌ఫెక్షన్లు, అలర్జీలతో కోఠి ఈఎన్టీ ఆసుపత్రికి రోగుల రద్దీ పెరుగుతుంది. రోజూ 1000మంది వరకు ఉండే ఓపి ఇటీవల 1500నుంచి 2వేలవరకు ఉంటుంది. కోఠీ ఆసుపత్రికి సిటీనుంచే నల్గొండ, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, అదిలాబాద్ జిల్లాలనుంచి కూడా పేషెంట్లు పెద్దఎత్తున వస్తున్నారు. దీంతో హాస్పిటల్‌లోని ఔట్‌పేషెంట్, బ్లాక్, ఇన్‌పేషెంట్ బ్లాక్‌లు నిండిపోయి కనిపిస్తున్నాయి. చిన్నారులకు అలర్జీ కారణంగా జలుబు వస్తుంటుందని ఈఎన్‌టి వైద్యులు చెబుతున్నారు. సైనస్, ఆస్తమా ఉన్న వాళ్లు చలికాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.*



**వాతావరణ మార్పులతో రోగాలు**
**దగ్గు, జలుబు, తుమ్ములతో ఆసుపత్రుల బాట**
**కోఠి ఈఎన్‌టి ఆసుపత్రికి పెరుగుతున్న ఓపీ**
**రోజుకు 1500-2000మందికి పైగా రోగులు**
**చలికాలం అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న డాక్టర్లు**

హైదరాబాద్, డిసెంబర్ 12, ప్రభాతవార్త: తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో ఒకనకసారిగా వాతావరణం మారిపోయింది. రోజంతా మబ్బుపట్టి.. సన్నని గాలులతో చలిగజగజలాడిస్తుంది. ఉష్ణోగ్రత 14నుంచి 16 డిగ్రీలలోపే ఉంటుంది. ఉదయం 9-10దాటినా చలితగ్గడం లేదు. పిల్లల నుంచి పెద్దవరకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఇప్పటికే ఆస్తమా, సివోడిపి తదితర శ్వాసకోస సమస్యలు ఎదర్కొంటున్న వారికి ఈ చలి మరింత ఇబ్బంది పెడుతుంది. ఎక్కువగా అలర్జీలు దాడి చేస్తున్నాయి. వారం రోజులుగా ఆసుపత్రులకు వచ్చే వారిలో 15శాతం మంది వరకు అలెర్జిక్ రైనైటీతో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ మందిలో జలుబు, పొడి దగ్గు, ముక్కు కారటం, వరుసగా తుమ్ములు, కళ్లనుంచి నీరు కారడం, కళ్లలో దురద తదితర లక్షణాలు ఉం టున్నాయి. దీనినే అలెర్జిక్ రైటీస్‌గా భావించాలని వైద్యులు పేర్కొంటున్నారు. ఛాతిలో బరువు, ఆయసం, జ్వరం పిల్లికూతలు లాంటి లక్షణాలు ఉంటే ఆస్తమాగా భావించి వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఈకాలంలో ఇంట్లో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ధుమ్ము దూళి శుభ్రం చేసేటప్పుటు, బాత్‌రూంలో వాడే రసాయనాలు, అగర్‌బత్తీల పొగ పీల్చకుండా మాస్కు ధరించడం వల్ల అలర్జీల భారిన పడకుండా చూసుకోవచ్చునని పేర్కొంటున్నారు. సైనస్, అస్తమా సమస్యలు ఎదర్కొంటున్న వారు చల్లగా ఉన్న పండ్లుతింటే సమస్య మరింత పెరుగుతుందని చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యుల చెబుతున్నారు.

## మగిసిన వేడుకలు..
## ఆకట్టుకున్న ప్రదర్శనలు



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త: ఆజాదికా అమృత్ మహోత్సవ్ పేరిట నగరంలోని దిక్రీక్ ప్లానెట్ వీనస్ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆర్టికల్ 370 గురించి తెలిజేసే మిషన్ కాశ్మీర్, జీవితాన్ని అతలాకుతలం చేసి ఎంతోమందిని పొట్టన బెట్టుకున్న కోవిడ్ మహమ్మారి నుంచి మనం ఎలా బయటపడ్డామో ప్రదర్శించిన నుక్కట్ నాటకం ఆందరినీ ఆకట్టుకుంది. ఆడపిల్లలకు రక్షణ కల్పించమని చెప్పే నారీశక్తి, ఇండియా డిజిటలైజేషన్, ఫెమినిజం వంటి నృత్యప్రదర్శలు అందరినీ అలరించారు. అలాగే జానపదకళ, జుగల్బందీ, మిషన్ మంగల్, విష్ణువు దశావతారం తెలిపే నృత్య ప్రదర్శనలతో ప్రాంగణమంతా హోరెత్తిడింది. కాగా ఈముగింపు వేడుకకు సిఐ సన్నీ, మేథా లాంగ్వేజ్ థియేటర్ అధ్యక్షులు అంబరకొండ చిరంజీవి, పాఠశాల చైర్మన్ శీనయ్య, వైస్ చైర్మన్ పాండురంగాచారి, మేనేజింగ్ డైరెక్టర్ పి.నరేంద్రలు ప్రధానోపాధ్యాయులు సుజాత నాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు
### జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి,సైన్సుఅధికారి సి.ధర్మేందరావు తదితరులు

చార్మినార్, డిసెంబరు 12 ప్రభాతవార్త : విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి అన్నారు. 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్సు కాంగ్రెస్ ప్రదర్శనకు ఎంపికైన బేగంపేట్ దేవనార్ అంధుల హైస్కూల్ విద్యార్ధి నాగేందర్‌ను సోమవారం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.రోహిణి అభినందించారు. దేవనార్ అంధుల పాఠశాల విద్యార్ధి నాగేందర్ రూపొందించిన సైన్సు ప్రాజెక్ట్ జాతీయ స్థాయి చిల్డ్రన్స్ సైన్సు ప్రదర్శనకు ఎంపిక కావటం గొప్ప విషయమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సైన్సు అధికారి సి.ధర్మేంద్రరావు, సైన్సు ఉపాధ్యాయులు పరమేశ్వర్,గైడ్ టీచర్ యాదగరిలు పాల్గొన్నారు.

## బార్లు బార్లా.. పబ్బులు ఖుల్లా

**యథేచ్ఛగా అర్ధరాత్రి వరకు మద్యం**
**పీకలదాకా తాగి రోడ్డున పడుతున్న యువత**
**మత్తులో వాహనాల డ్రైవింగ్... ఫలితంగా రోడ్డుప్రమాదాలు**



హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త: రాజధానిలో నిబంధనలకు తుంగలోకి తొక్కి.. అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని బార్లు ,పబ్బులను నియంత్రించడంలో యంత్రాంగం ఘోరంగా విఫలమౌతుంది. నిబంధనలు తుంగలొతొక్కి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు కొనసాగించినా అయినా పటువైపు ఎవరూ కన్నెత్తి చూడటం లేదు.నగర పోలీసులు,ఎక్సైజ్ అధికారుల మధ్య అసలు సమన్వయమే లేకుండా పోయింది. బార్లలలో తప్పతాగి వాహనం నడుపకుండా...వారికి ప్రత్యేకంగా వాహనం ఏర్పాటు చేసిన ఇంటికి పంపించాలని పోలీసుల మూడేళ్లక్రితం కిందటే ఆదేశాలు జారీ చేశారు. అయినా అదేమీ తమకు సంబంధం లేదన్నట్లుగావ్యవహరిస్తున్నారు. మైనర్లకు మద్యం సరఫరా చేయకుండా నిరోంధించాల్సిన ఎక్సైజ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు.కిందిస్థాయిలో కొంతమంది పోలీసు,ఎక్సైజ్ అధికారులకు బార్‌యజమానులతో మంచి సంబంధాలు ఉండటం వల్లే ఈఅక్రమాలు కొనసాగుతున్నాయనేది బహిరంగ రహస్యం. ఫలితంగా మోతాదుకు మించి మద్యం సేవించి రోడ్డెక్కుతున్న మందుబాబులు ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతంలోని పబ్‌లు నిబంధనలు తుంగలోకి తొక్కి యథేచ్ఛగా మైనర్లకు మద్యం సరఫరా చేస్తున్నారు. ఇటీవల ఏఎస్‌రావునగర్, కొంపల్లి, మేడ్చల్ జాతీయ రహదారి సమీపంలోని పబ్బులు..బార్లలో ఇటీవల విద్యార్థులు హల్‌చల్ చేస్తున్నారు.ఏదైనా అనుకోని సంఘన జరిగినప్పుడు ఓరెండు రోజుల వరకు హంగామా చేసి ఆతర్వాత పోలీసులు గానీ, ఎక్సైజ్ అధికారులు గానీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఇటీవల బాగా వినిపిస్తున్నాయి. హైదరాబాద్,సైబరాబాద్ ప్రాంతాల్లోని పబ్బుల్లో అత్యధికం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, పోలీస్.. ఎక్సైజ్ రాణాల పరిధిల్లోనే ఉన్నాయి. ఆబ్కారీ నిబంధనల ప్రకారం పబ్బులు రాత్రి 11గంటలకు మూసి వేయాలి.మైనర్లకు మద్యం సరఫరా చేయకూడదు. ఎంట్రీ ఎగ్జిట్ దగ్గర సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి.లోపలి అన్ని ప్రదేశాలు కనపించేలా కెమేరాలు అమర్చాలి. కానీ నిర్వాహకులు అవిఏమాత్రం పట్టించుకోవడం లేదు. వచ్చిన ప్రతి ఒక్కరికీ లోపలికి అనుమతిస్తూ యథేచ్ఛగా సరఫరా చేస్తున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి,బంజారాహిల్స్ రోడ్ 12లోని పబ్బులు అర్థరాత్రి దాటినా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నాయి.గచ్చిబౌలిలోని ఓపబ్ రాత్రి 2గంటల దాటాకే మూతపడుతుంది.జూబ్లీహిల్స్‌లోని ఓపబ్ తెల్లవార్లు తెరిచేఉంటుంది.ఇక్కడకి కొందరు ఖరీదైన బడాబాబులు అర్థరాత్రి వేళల్లో మాత్రమే వస్తారు.తెల్లవారుజామున నాలుగు గంటలవరకు పబ్బులోతాగి ఆడిపాడి మరీ వెళ్తుంటారు.బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోని మూడు పబ్బులు రాత్రి పొద్దుపోయిన తర్వాత రణగొణధ్వనులు కొనసాగుతుంటే స్థానికులు, పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజులు ఆగాకా మళ్లీ అలానే కొనసాగిస్తున్నారు నిర్వాహకులు. పైగా ఫిర్యాదు చేసిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. అధికారులు మామూళ్ల అందుతుండటం వళ్లే తెల్లవారే వరకు పబ్బులు, రెస్టారెంట్లు తెరిచినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

## బేడ బుడగ జంగాలకు దళితబంధు పథకాన్ని వర్తింపచేయాలి

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: రాజ్యాంగం ప్రకారం ఎస్సీ 59 కులాల్లో బేడబుడగ జంగం కులంలోని ప్రతి కుటుంబానికి దళితబంధు పథకాన్ని వర్తింపచేయాలని బేడ(బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సిరిగిరి మన్నెం డిమాండ్‌చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సమితి యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్.రమేశ్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సిరిగిరి మన్నెం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఈ వర్గాలు తమ కళారూపాలలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, రాష్ట్ర ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్నా నేటికి వీరికి విద్య, ఉద్యోగ, ఆర్థిక, సంక్షేమ, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఎలాంటి ప్రాతినిధ్యం లభించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. డిసెంబరు 30న రాష్ట్రంలోని ప్రతి మండల, గ్రామం, జిల్లా, తాలుకాలో సమితి జెండాలను ఆవిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో బేడ(బుడగ) జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.నర్సింహా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.వీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు కడమంచి రాంబాబు, కడమంచి శేఖర్, విభూతి చంద్రయ్య, అశ్వవెంకటేశ్, సిరువాటి శంకర్, గంజాయి జోసెఫ్, గగనం పార్వతమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ

శామీర్‌పేట, డిసెంబరు 12, ప్రభాతవార్త : తూంకుంట మున్సిపాల్టీ కౌన్సిలర్ పి.నర్సింగ్ రావుగౌడ్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన శ్రీఅయ్యప్పస్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమం ఘనంగ జరిగింది. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్ స్వామి 18వ మహాపడి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాపడి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగ జరిగింది. శ్రీఅయ్యప్ప మాలధార స్వాముల భక్తిపాటలతో మారు మోగింది. ఈ శ్రీఅయ్యప్పస్వామి మహా పడి పూజా కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, ఆశ్రమం సాయిబాబ, సత్యం గురుస్వామి, పలువురు గురుస్వాములు, అయ్యప్పమాలధార స్వాములు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరి..
### నిబంధనలు పాటించని వారిపై చర్యలు: డిసిపి శిల్పావల్లి





సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ డిసిపి శిల్పావల్లి

గచ్చిబౌలి, డిసెంబరు 12 ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే ఈవెంట్ నిర్వాహకులు, హోటళ్లు, పబ్‌ల నిర్వాహకులతో సోమవారం మాదాపూర్ జోన్ డిసిపి శిల్పావల్లి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న కొత్త సంవత్సర వేడుకల కోసం నిర్వహించే వేడుకల్లో పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు ఏర్పాట్ల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు. సమావేశంలో మాదాపూర్ డిసిపి శిల్పావల్లి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల నిర్వహణ కోసం పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. డిసెంబరు 31వ తేదీ నిర్వహించే వేడుకలు అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందన్నారు. అవుట్‌డోర్ ఈవెంట్‌లకు డిజె అనుమతి లేదని అన్నారు. తీసుకున్న అనుమతికి అనుగుణంగానే టిక్కెట్ల విక్రయం చేపట్టాలని సూచించారు. కపుల్స్ వేడుకల్లో మైనర్లను అనుమతించవద్దని, వయస్సు నిర్ధారణ చేపట్టిన తరువాతే కార్యక్రమం ఆవరణలోకి అనుమతించాలని సూచించారు. వేడుకలు నిర్వహించే ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేడుకల్లో అసభ్య ప్రవర్తన, చట్టవిరుద్ధ కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. డ్రగ్స్ వినియోగం చేపడితే నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం అనుమతి ఉన్న వేడుకలకు మైనర్లకు అనుమతి లేదని, ఎక్సైజ్ శాఖ నుంచి సరైన అనుమతి ఉన్నవారే మద్యం సరఫరా చేయాలన్నారు. మద్యం సరఫరా చేసే వేడుకల్లో వేడుకల బయటకు మద్యంతో రావద్దని అన్నారు. వేడుకల నిర్వాహకులు సరైన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు సింగర్లు ప్రజల మధ్యకు రాకుండా చూసుకోవాలని, పార్కింగ్ ప్రదేశాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేడుకలు నిర్వహించే ప్రదేశాల్లోకి మారణాయుదాలకు అనుమతి లేదని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలన్నారు. నిర్వాహకులు పోలీసు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు పాటించని నిర్వాహకుల మీద చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మాదాపూర్ ఏసిపి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ఎదగాలి
### కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్



ఖోఖో విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న బ్రిగేడియర్ సోమశంకర్, జంపనప్రతాప్, అరిగె మధుసూదన్, కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో ప్రతిభకనబర్చి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సోమశంకర్ తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, ఏఆర్.ఎం.టీ. చైర్మన్ అరిగె మధుసూదన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలు ఘనంగా ముగిశాయి. నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 20 బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. ఖోఖోపోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ వేడుకలకు బ్రిగేడియర్ సోమశంకర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో రంగారెడ్డి,వరంగల్, జిల్లా జట్ల మధ్య పోటీ హోరా హోరిగా సాగింది. అదే విధంగా బాలికల విభాగంలో నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మధ్య జరిగిన పోటీల్లో నల్గొండ జిల్లా బాలికల ప్రధమ స్థానంలో నిలిచారు. బాలుర విభాగంలో రంగారెడ్డి జిల్లా విద్యార్థులు రన్నర్స్, వరంగల్ రన్నర్స్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్న మోడ్రన్ కమిటీ హాల్

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 12, ప్రభాత వార్త : వచ్చే జూన్ నాటికి ఎస్ఆర్ నగర్ మోడ్రన్ కమిటీ హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అమీర్‌పేట డివిజన్ ఎస్ఆర్ నగర్‌లో 15కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన మోడ్రన్ కమిటీ హాలల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రహరిగోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఉన్న కమిటీ హాల్ శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికుల కోరిక మేరకు నూతన కమిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖమంత్రి కెటిఆర్ సహకారంతో ఈ భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, వాహనాల పార్కింగ్ కోసం డబుల్ సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్లో కమిటీ హాల్, షాప్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి సెల్లార్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, రెండో సెల్లార్ పనులు వారం రోజుల్లో పూర్తవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి, జోనల్ కమీషనర్ రవి కిరణ్, డిసి మోహన్‌రెడ్డి, ఈఈ ఇందిర, టౌన్ ప్లానింగ్ ఏసిపి రమేష్, ప్రాజెక్టు డిఈ దశరథ, హౌసింగ్ సిఈ శ్రీనివాస్, ఈఈ కిరణ్‌బాబు, అమీర్‌పేట డివిజన్ అధ్యక్షులు హనుమంతరావు, సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, కూతురు నరసింహ, హరిశింగ్ జాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కట్ట బలరాం, సుమిత్‌సింగ్, లక్ష్మీ, సీనియర్ సిటీజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హై ఓల్టేజ్‌తో దగ్ధమైన మీటర్లు


అల్లాపూర్‌లో హై ఓల్టేజ్‌తో కాలిపోయిన కరెంటు మీటర్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 12, ప్రభాత వార్త : ఒక్కసారిగా హై ఓల్టేజి విద్యుత్ సరఫరా కావడంతో పలు గృహాలలో గృహోపకరణలతో పాటు విద్యుత్ మీటర్లు కూడా పూర్తిగా దగ్ధం అయ్యాయి. అల్లాపూర్‌లో గత రెండు రోజుల నుంచి హై ఓల్టేజి పవర్ సరఫరా కావడంతో దాదాపు పది ఇళ్ళల్లో విద్యుత్ మీటర్లు తగలబడటం ఇళ్ళల్లోని విలువైన విద్యుత్ వినియోగ వస్తువులు ఎలక్ట్రానిక్ గూడ్స్ పూర్తిగా దగ్ద మయ్యాయి. రెండు రోజుల పాటు ఆ నివాసాలలో పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయమై స్థానికులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికి ఏయి, లైన్‌మ్యాన్‌లు ఎవ్వరుకూడా పోన్‌లో సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికి అందుబాటులో లేరు. తమ ఇళ్ళల్లో విద్యుత్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురిఅయ్యామని స్థానికులు వాపోయారు. స్థానికంగా నివసించే అబ్దుల్ అజీద్, సయ్యద్ కాజా, ఎండి షాహేద్, సయ్యద్ ఇస్మాయేల్, సయ్యద్ కాశీంలు విద్యుత్ శాఖ అధికారుల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికపుడు విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని ఉన్నతాదికారులు గొప్పలు చెప్పుకున్నపటికి కిందిస్థాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తమ బస్తీలో ఎప్పడు విద్యుత్ సమస్య ఉన్నప్పటికి తాము ఫిర్యదులు చేయడానికి ఏఒక్కసారికూడా అధికారులు అందుబాటులో ఉండటం లేదని అన్నారు. ఈవిషయమై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ నజీర్ పేర్కొన్నారు.

## షెడ్యూల్ క్యాస్ట్‌రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నూతన కమిటీ నియామకం

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త : అమీర్‌పేట్ షెడ్యూల్ క్యాస్ట్‌రైట్స్ ప్రొటెక్షన్ (ఎస్‌సిఆర్‌పిఎస్) సనత్‌నగర్ నియోజకవర్గంలో అమీర్‌పేట్ డివిజన్ కమిటీని ఆదివారం నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శనబాబు, హైదరాబాద్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మహేందర్ సమక్షంలో సనత్‌నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి వల్లూరు నగేష్ ఆధ్వర్యంలో అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు మోతుకుపల్లి రమేష్, వైస్‌ప్రెసిడెంట్ వనం శ్రీనివాసు, రిజిత్, శ్రీను, ఆర్.శ్రీను, ఆర్ రమేష్, ఎం.గిరిబాబు ప్రధాన కార్యదిర్శి కొమ్ము కృష్ణ, ట్రెజరీ ముత్యాల సాయి, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, కవిత హరినాథ్, కౌశిక్, ఇతర సభ్యులకు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజచేశారు. కమిటీ సభ్యులు అందరూ కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించి అమీర్‌పేట డివిజన్‌లోని ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, నవీన్, ప్రవీణ్, మహేష్, సురేష్, కృష్ణ, రమేష్, రాణి, శివ, కొమ్ము కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రంలో ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యానికి గురైంది

**ఆర్అండ్‌బి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలప్రసాద్**


సిఎం చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న బాలప్రసాద్, కిరణ్‌కుమార్‌గౌడ్ ఉద్యోగులు

హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభా తవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్అండ్‌బిశాఖ నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ రాష్ట్రం వచ్చాక సిఎం కెసిఆర్ ఈశాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తమ సమస్యలు విని డిఈలకు పవర్ ఇవ్వడం శుభపరిణామమని ఆర్అండ్‌బి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలప్ర సాద్ అన్నారు. ఈమేరకు సోమ వారం ఎర్రమంజిల్‌లోని ఆర్అండ్‌బి కార్యాలయంలో ఇటీవల క్యాబినేట్ మీటింగ్ ఆర్అండ్‌బి రీ ఆర్గనైజేషన్‌కు ఆమోదం తెలిపినందుకు అర్అడ్‌బి ఇంజనీర్స్ -ఇంజనీరింగ్ టిఎన్జీవోస్ సంయుక్తంగా కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈసందర్బంగా బాలప్రసాద్ ఆయన మాట్లాడుతూ గతంలో ఏదైనా వర్క్ చేయాలి అంటే సిఈలకు మాత్రమే అవకాశం ఉండేదని..కానీ ఇప్పుడు కిందిస్థాయిలో ఉండే డిఇలకు కూడా అవకాశం ఇవ్వడం గొప్పవిషయం అన్నారు. సిఎం కెసిఆర్ ఆశయాలకు అనుగుణంగా తమశాఖ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ కిరణ్‌కుమార్‌గౌడ్, రవికుమార్, దేవేందర్, జాకీర్, దివ్య,బాలరాజు, సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

**నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని సెల్ఫీ తీసుకుంటున్న మోడల్స్**



## తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని పండగలకు ప్రాధాన్యత


బోరబండలో క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని మతాలను గౌరవిస్తూ అన్ని పండు గల కు కానుకలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్నారని భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. సోమ వారం బోరబండ డివిజన్ పరిధిలోని పలు చర్చిల వద్ద క్రిస్మస్ కానుకలను అందజేశారు. క్రిస్మస్ పండు గను అధికారికంగా నిర్వహిస్తూ ప్రతి క్రిస్టియన్‌లు ఉత్సాహంగా భక్తి శ్రద్దలతో ఈవేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణ మోహన్, డివిజన్ టిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సయ్యద్ సిరాజ్, ఆనంద్, బాబురావు, జాన్‌వెస్లీ, బైకెరమేస్ పాల్గొన్నారు.

## ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కమల్‌సురేష్

నాంపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 41 రాష్ట్ర మహాసభలు సందర్భంగా ఉద్యమనేత, రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలకు, నిరుద్యోగ సమస్యలపై ఉద్యమం చేస్తున్న విద్యార్థి ఉద్యమ నాయకుడు కమల్ సురేష్‌ను ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రెండవసారి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డా. జానారెడ్డి ప్రకటించారు. కమల్ గతంలో రాష్ట్ర కార్య సమితి సభ్యుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,, సైఫాబాద్ జోనల్ ఇన్‌చార్జ్, ఓయు సైన్స్ కాలేజీ అధ్యక్షుడుగా, ప్రస్తుతం భాగ్యనగర్ విభాగ్ కన్వీనర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను, నిరుద్యోగ సమస్యలను, విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకై ఉద్యమిస్తూ రాష్ట్రంలో ఏబివిపిని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషిచేస్తానని తన స్పందనలో కమల్ సురేష్ అన్నాడు.

## బండి సంజయ్‌ను కలిసిన చార్మినార్ బిజెపి నాయకులు

చార్మినార్,డిసెంబరు 12 ప్రభాతవార్త : జగిత్యాలలో ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహిస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ను సోమవారం పాతబస్తీ చార్మినార్ నియోజకవర్గానికి చెందిన గోల్కొండ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు చేతన్ సూరితో పాటు పలువురు బిజెపి నాయకులు కలిసి సంఘీ భావం తెలిపారు.ఈ సందర్భంగా చేతన్ సూరి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న టిఆర్ఎస్ ప్రభుతా ్వనికి ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పనున్నారని తెలియజేశారు.

## పాటలు, పద్యాలతో భాషాభివృద్ధికి శరత్‌చంద్ర కృషి అభినందనీయం

**తెలంగాణ జాతీయ రహదారులు ఇంజనీర్-ఇన్-చీఫ్ ఐ.గణపతిరెడ్డి**

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: తెలుగు సినిమా స్వర్ణయుగ దిగ్గజాల శతజయంతి మహోత్సవం-2022 సంవత్సరం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారకరామారావు, గంధర్వ గాయకులు పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు, సంగీత సమ్రాట్ డాక్టర్ సాలూరి రాజేశ్వరరావు సృష్టించిన అపూర్వ నటన, స్వరకల్పన, గంధర్వగానం గురించి వివరిస్తూ "అమరగాయకునికి.. అమృతగళార్చన' పేరుతో ఘంటసాల స్వరపరిశోధకులు, ఘంటసాల అమృతకళానిది 'స్వర సమ్రాట్' డాక్టర్ టి.శరత్‌చంద్ర స్వరసారధ్యంలో కార్యక్రమం జరిగింది. నవరసాలతో కూడుకున్న చలనచిత్ర గీతాలను చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. శివరమ్య ప్రగడ, లక్ష్మీరమ ఎల్లాప్రగడ, కిషోర్‌కుమార్ అద్భుతంగా గానం చేశారు. తెలంగాణ జాతీయ రహదారులు ఇంజనీర్-ఇన్-చీఫ్ ఐ.గణపతిరెడ్డి, ఘంటసాల కోడలు ఘంటసాల కృష్ణకుమారి, ఘంటసాల కుమార్తె సుగుణ ఘంటసాల భమిడిపాటి, సెంచరీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఐ.గంగాధరరావు, నాటా అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు (యుఎస్‌ఏ) డాక్టర్ డి.నాగిరెడ్డి, సేవాసార్వభౌమ డాక్టర్ అరిగపూడి విజయకుమార్, ఘంటసాల గాన చరిత్ర గ్రంధకర్త చల్లా సుబ్బారాయుడు, అశోక్ టైమ్‌టానిక్స్ అధినేత ఆడెపు అశోక్ తదితరులను ఈ సందర్బంగా సత్కరించారు. పాటలు, పద్యాలతో రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రధాన వేదికలపై తెలుగు భాషాభివృద్ధి కోసం ఘంటసాల స్వరం ద్వారా శరత్‌చంద్ర చేస్తున్న కృషి అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.

## త్రినాథరావు అద్భుత గాయకుడు

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: 'స్వరకిన్నెర' త్రినాథరావు అద్భుత గాయకుడు అని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. శారదానిలయంలో ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్.ఇందిర ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావుకు 'ఉత్తమ గాయకుడు-2022' బిరుదును అందించి గౌరవించారు.

## వృద్ధురాలికి ఆర్థిక సహాయం


పెన్షన్‌లేక అల్లాడుతున్న వృద్ధురాలను హక్కున చేర్చుకున్న బిజెపి నేత శ్యాంసుందర్

కంటోన్మెంట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అడ్డగుట్టకు చెందిన ఓ వృద్ధురాలు ఆకలి తీర్చుకునేందుకు మహేంద్రహిల్స్‌లో కుళ్లిపోయిన కూరగాయలను ఏరుకుంటుంది. విషయాన్ని గమనించిన బిజెపి నేత మద్దెర్ల శ్యాంసుందర్ స్పందించి కుల్లిపోయిన కూరగాయలను ఎందుకు ఎరుకుంటున్నావని ప్రశ్నించగా తనకు 2 నెలల నుంచి పింఛన్ రావడం లేదని, ఆకలి మంటలతో అలమటిస్తున్నామని, చేతిలో చిల్లి గవ్వలేక జీవించడానికి ఏదో ఒకటి తింటే బతుకుతానని చెప్పడంతో చెలించిన మద్దెర్ల శ్యాంసుందర్ ఆమెకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బంగారు తెలంగాణలో అందరు సుఖ సంతోషాలతో ఉండాల్సింది పోయి వీధినపడి బిక్షాటన చేసుకొని జీవించే పరిస్థులు దాపురించా యన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలి మంటలతో అలమటిస్తూ ఆసరా పింఛన్లపై ఆధారపడ్డా నిరుపేదలకు తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని కేసిఆర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రతి మనిషికి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందే హక్కుంది

**సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్**


విద్యార్థినులకు హక్కులపై అవగావాన కల్పిస్తున్న సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్

నాంపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త : ఆర్టికల్ 21 ప్రకారం ప్రతీ మనిషికి జీవించే, ఆహారం, ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందే హక్కు ఉందని సీనియర్ సివిల్ జడ్జి, మెట్రోపాలిటన్ న్యాయసేవాధి కార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ అన్నారు. మెట్రోపాలిటన్ న్యాయ అధికార సంస్థ, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సెషన్స్‌జడ్జి పాపిరెడ్డి సూచనల మేరకు రాధిక జైశ్వాల్ న్యాయవాది అర్చనతో కలిసి హ్యూమన్ రైట్స్, ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌లపైన అవగాహన కార్యక్రమాన్ని సెయింట్ ఆన్స్ కాలేజీ మహిళలకు నిర్వహించారు. స్వేచ్ఛ, గౌరవం, న్యాయం ఇవన్నీ ప్రతీఒక్కరికి ముఖ్యమైన మానవహక్కులని స్పష్టం చేశారు. పిల్లలకు పౌష్టికాహారం, విద్య అందేలా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందని, 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందుకునే హక్కును కలిగి ఉంటారని తెలిపారు. తరచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు చాలా ఉపయోగాలు కలుగుతాయని, వివిధ అంశాలపై అవగాహన ఏర్పడుతుందని ప్రిన్సిపాల్ అమృత సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులతోపాటు లెక్చరర్లు కూడా పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గోమాసే

హైదరాబాద్, డిసెంబరు 12,ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గోమాసే నియమితులయ్యారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తున్న శ్రీనివాస్ గోమాసేను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఏఐసిసి ఉత్తర్వులు జారీ చేసింది. చాలాకాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో పట్టుదల కలిగిన సైనికుడిగా శ్రీనివాస్ గోమాసే పనిచేస్తున్నారు. ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ, ఓబిసి కోఆర్డినేషన్ కమిటీ జాతీయ చైర్మన్‌గా ఆయన పనిచేస్తున్నారు. అణగారిన వర్గాల ప్రజల ఐక్యతకు దేశ వ్యాప్తంగా ఆయన తిరుగుతూ ఆయనకమిటీలను నియమిస్తున్నారు. తెలంగాణతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, మధ్య ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో ఇప్పటికే కమిటీలను నియమించారు. రాజ్యాంగాన్ని -దేశాన్ని కాపాడాలని అనే నినాదంతో ఎస్‌సి,ఎస్టీ ,బిసి మైనార్టీల ఐక్యత కోసం పనిచేస్తున్నారు. రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పింస్తున్నారు. మహార్, నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షుడిగా కూడా శ్రీనివాస్ గోమాసే పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తనను ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతోపాటు ఇతర జాతీయ ,రాష్ట్ర నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శులకు ఒయూలో ఘనసన్మానం


దుర్గం భాస్కర్ బాలలక్ష్మి లను సన్మానిస్తున్న నాయకులు

తార్నాక, డిసెంబర్ 12 ప్రభాతవార్త: ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమించబడిన దుర్గం భాస్కర్, బాలల లక్ష్మిలను ఓ.యూలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఓ.యూ జేఏసీ నాయకులు హలావత్ మోహన్ నాయక్, తేజావత్ వెంకటేశ్ల ఆధ్వర్యంలో దుర్గం భాస్కర్, బాలల లక్ష్మిలను ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో వీరి పాత్రను గుర్తించి అదిష్టానం సముచిత స్థానం ఇచ్చిందని మోహన్ నాయక్, తేజావత్ వెంకటేష్లు పేర్కొన్నారు. రాబోయే కమిటీలో ఓయూ విద్యార్థి నేతలకు సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాథోడ్, శ్రీకాంత్, సచిన్, రాజు, రవీందర్, మల్లేష్, వికాస్, తరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు వేడుకలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

కంటోన్మెంట్,డిసెంబర్ 12 ప్రభాతవార్త: ఉర్సు ఉత్సవాలలో కులమతాలకు అతీతంగా ముస్లింలతో పాటు హిందువులు పాల్గొనడం అభినందనీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. 1వ వార్డు పెన్షన్‌లోని దర్గాలో నిర్వహించిన ఉర్సు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ప్రతినిధులు షయ్యద్ షిరాజ్, అబ్దుల్ ఖదీర్, హుస్సెన్, షాదీజ్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన స్టేడియం రన్ పోటీలు


విజేతలకు మెడల్స్ అందజేస్తున్న నిర్వాహకులు

హైదరాబాద్, డిసెంబరు 12,ప్రభాతవార్త: హైదరాబాద్ రన్నర్‌సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 24గంటలపాటు జరిగిన గాడియం స్టేడియం రన్‌లో జగన్‌రెడ్డి విజేతగా నిలిచాడు. శనివారం సాయంత్రం 6గంటలకు ప్రారంభమైన రన్ నిర్విరామంగా సాగి ఆదివారం సాయంత్రం ఆరుగంటలకు ముగిసింది. ఫిట్‌నెస్,టీమ్ స్పిరిట్, లింగ సమానత్వం ప్రధాన అంశాలుగా వివిధ విభాగాల్లో జరిగిన రేస్‌లో అందరూ ఆసక్తిగా పాల్గొన్నారు. పురుషుల సోలోరన్ విభాగంలో 166.8కి.మీలు పరిగెత్తిన జగన్‌రెడ్డి టైటిల్ దక్కించుకున్నాడు. మహిళాకేటగిరీలో యామిని కొఠారి (120.4కి.మీ) ,పురుషుల 12గంటల సోలో రన్‌లో రమేష్ (127.6కిమీ), దేవయాని హల్దార్ (80.8కిమీ), 12గంటల టీమ్ రీలేలో కాంక్వార్స్ విజేతలుగా నిలిచారు. ముగింపు కార్యక్రమంలో గాడియం చైర్మన్ నిత్యానందరెడ్డి, ఫౌండేర్ డైరెక్టర్ కీర్తిరెడ్డి,సిఈఓ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

### తొలి తెలుగు కవి పాల్కురికి సోమనాధుడు

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: తొలి తెలుగు కవి పాల్కురికి సోమనాధుడు అని వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్త పాల్కురికి సోమనాధుడు జయంతి సభ సోమవారం త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది.

## హింసను ఎదిరిద్దాం.. అవరోధాలను అధిగమిద్దాం.. నవసమాజాన్ని నిర్మిద్దాం

**అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం**


ప్రసంగిస్తున్న ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: మహిళలపై, చిన్నారులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'హింసను ఎదిరిద్దాం-అవరోధాలను అధిగమిద్దాం.. నవసమాజాన్ని నిర్మిద్దాం' అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఎస్.పుణ్యవతి మాట్లాడుతూ గరికపాటి నరసింహారావు అధ్యాత్మికవేత్తలు మహిళలపై చేసిన వ్యాఖ్యలను, అలాగే రామ్‌దేవ్‌బాబా మహిళలు దుస్తుల విషయంలో చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మహిళలు అనాధి నుంచి ఇప్పటివరకు హింసకు గురవుతూనే ఉన్నారని, మహిళలపై హింసలేని సమాజాన్ని సాధిం చాలని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లా డుతూ మహిళలపై, చిన్నారులపై రోజురోజుకు దాడులు పెరిగిపో తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలందరూ రాజకీయం గా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని, నవసమాజాన్ని నిర్మించా ల్సిన అవసరం ఉందన్నారు. అఖిలభారత మహాసభల ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. 41 మందితో 2023 జనవరి 6 నుంచి 9వరకు త్రివేండ్రంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాల ని పిలుపునిచ్చారు. మహిళలందరు ఏకమై క్షేత్రస్థాయిలో సంఘాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షు రాలు ఆర్.అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు కెఎన్.ఆశాలత, హైమావతి, డి.ఇందిర, సరళ, జ్యోతి, కార్యవర్గసభ్యులు లతా, మహేశ్వరి, ప్రభావతి, బండి పద్మ, గీత, వినోద, శశికళ, అహల్య, రత్నమాలతో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కృతజ్ఞతా భావంతోనే మనస్సుకు ప్రశాంతత

**అంతర్జాతీయ రచయిత స్వామి ముకుందానంద**

హైదరాబాద్, డిసెంబరు 12,ప్రభాతవార్త: మనస్సును శరీరాన్ని సంతోషంగా ఉంచే ఏకైక మార్గం కృతజ్ఞతతో ఉండటమేనని అంతర్జాతీయ రచయిత స్వామి ముకుందానంద అన్నారు. ఈమేరకు సోమవారం పంజాగుట్టలోని పుస్తక కేంద్రంలో ఇటీవల విడుదల చేసిన "ది పవర్ ఆఫ్ థాట్స్ అండ్ గోల్డెన్ లివింగ్ ఫర్ లివింగ్ యువర్ బెస్ట్ లైఫ్ పుస్తకాలపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఈపుస్తకాలు నిజంగా ప్రతిఒక్కరి జీవితం పట్ల మెరుగైన దృక్పథాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందని సంతోషంగా ఉండటానికి మార్గం చూపుతుందన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక భావోద్వేగ ఆరోగ్యం, మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, సంబంధాల సామరస్యం, వృత్తిపరమైన నేర్పు ఆర్థిక సంమృద్ధి గురించి తెలియజేస్తుందనిపేర్కొన్నారు.


భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజాధనం దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మాజీ వార్డు సభ్యుడు జెమ్మిదేవేందర్

పేట్‌బషీరాబాద్, డిసెంబర్12 ప్రభాత వార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో గత మూడేళ్ళుగా అధికారులను మభ్యపెట్టి ప్రజాధనాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని సామాజిక కార్యకర్త, మాజీ వార్డు సభ్యుడు జెమ్మిదేవేందర్ అన్నారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా దేవేందర్ విలేఖరులతో మాట్లాడుతూ గత మూడేళ్ళ నుంచి కొంపల్లి మున్సిపాలిటీకి వస్తున్న ప్రజాధనం ఖర్చుపై జిల్లా స్థాయి అధికారులు పూర్తి విచారణ చేపట్టాలన్నారు. ఇటీవల జిల్లా ఆడిట్ యంత్రాంగం ద్వారా ప్రజాధనం దుర్వినియోగం పట్ల అనేక కోణాల్లో బయటపడుతున్నాయన్నారు. మున్సిపల్ కార్యాలయం అధికారులు ప్రతి నెల ప్రభుత్వ వాహనాలకు బదులు ప్రైవేటు వాహనాలలో 1300 నుంచి 1500లీటర్ల పెట్రోల్,డీజిల్ నింపుకొని ఖర్చులు,బిల్లులను జమ చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విధంగా గత మూడేళ్ళలో రూ.36లక్షల బిల్లులు అనధికారంగా కేవలం ఇంధనం పేరిట ఖర్చు చేసి వాటికి సంబంధించిన లెక్కలు చూడం లేదని జిల్లా ఆడిట్‌లో వెళ్ళడించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా ఎన్ని వాహనాలు వాడుతున్నారనే దానిపై ఎలాంటి లెక్కలు లేవని,దీనిపై సంబంధిం చిన పూర్తి ఆధారాలను జిల్లా కలెక్టరేట్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రజా అవసరాలతో పాటు అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్న అధికారులపై జిల్లా యంత్రాంగం పూర్తి విచారణ జరిపి దుర్వినియోగం చేసిన ప్రజాధనాన్ని బాధితుల నుంచి రికవరీ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



దేవాన్ష్
తల్లిదండ్రులు : విజయలక్ష్మి, నాగసాయి

# భగాయత్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి



ఉప్పల్ భగాయత్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రులకు వినతి పత్రం ఇస్తున్న ప్లాట్ యజమానులు

ఉప్పల్, డిసెంబరు 12 ప్రభాతవార్త : ఉప్పల్ భగాయత్‌లో రైతులకు కేటాయించిన ప్లాట్‌లలో కనీస సదుపాయాలు కల్పించాలని ఉప్పల్ భగాయత్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూధన్‌రెడ్డి, కమిటి సభ్యులు గోనె అర్జున్‌రెడ్డి, మేకల హనుమంతరెడ్డి, నాయబు వెంకటేష్, పిల్లి నాగరాజు, శ్రీనివాస్, సంగమేశ్వర్‌రెడ్డి, ప్రదీప్, ఎస్.యాదిరెడ్డి, కిట్టు, మనోజ్‌కుమార్, గడ్డం పాపిరెడ్డిలు కోరారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ భగాయత్‌లో క్రిస్టియన్ భవనం భూమి పూజకు విచ్చేసిన మంత్రులు మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహుముద్‌అలీ, కొప్పుల ఈశ్వర్‌లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి వసతి కల్పించడం లేదన్నారు. భగాయత్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి ఉంటున్న నివాసితులు తీవ్ర ఇక్కట్లు పడుతు న్నారని, దీనిపై ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకో వాలని కోరారు. అంతకు ముందు మంత్రి కొప్పుల ఈశ్వర్ కాన్వాయ్‌ను వారు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉప్పల్ భగాయత్ ప్లాట్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులు, కషయాల ద్వారా అధికోత్పత్తి సాధించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వి.కె.సింగ్

హయత్‌నగర్, డిసెంబరు 12 ప్రభాతవార్త : రైతులు రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన కషాయాలు, సేంద్రీయఎరువులను వాడి అధికోత్పత్తి పొందవచ్చని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోదనా సంస్థ(క్రీడ) డైరెక్టర్ డా.వి.కె.సింగ్, క్రీడా ప్రధాన శాస్త్రవేత్త డా.డి.బి.వి. రమణ అన్నారు. హయత్‌నగర్‌లోని క్రీడాలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు రసాయన ఎరువులను కాకుండా నిమ్మనూనె, నిమ్మ కేకు, వర్మికంపోస్టు, కషాయాల ద్వారా పంటల సాగు విధానం, కషాయాల తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. కూరగాయలు, పూలు, గడ్డిజాతి పంటలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మనీటి సంరక్షణ, వాటర్‌షెడ్‌లో చేపట్టే కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శ్రీకృష్ణ ప్రకృతి వ్యవసాయంపై వివరించి సలహాలు, సూచనలు అందించారు. ఆదర్శరైతు నాగరత్నంనాయుడు తన వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న పంటల గురించి వివరించారు. శాస్త్రవేత్తలు విజయ్‌కుమార్, సుధీర్, రామకృష్ణలు క్షేత్రపరిశోధనలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి, ఆదిలాబాద్, వరంగల్, గుల్బర్గ, బళ్లారి, బెల్గాం కర్ణాటక నుంచి 153 మంది రైతులు పాల్గొన్నారు.

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సిద్ధార్థగౌడ్

హయత్‌నగర్, డిసెంబరు 12 ప్రభాతవార్త: ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా హయత్‌నగర్‌కు చెందిన నక్క సిద్ధార్థ గౌడ్ ఎన్నికయ్యారు. ఈనెల 9నుంచి 11వతేదీవరకు జగిత్యాలలో జరిగిన రాష్ట్రమహాసభలలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుతానని తెలిపారు. విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మెస్‌ఛార్జీలు, టీచర్ల కొరత వంటి సమస్య పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షుడిగా దూరయ్య



ప్రమాణస్వీకారోత్సవంలో దూరయ్య తదితరులు

వనస్థలిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త : వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షుడిగా వనస్థలిపురంకు చెందిన విట్టా దూరయ్య నియమితులయ్యారు. వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో 2023 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. ఇందులో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షుడిగా దూరయ్యచే అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దూరయ్య మాట్లాడుతూ గతంలో వాసవి క్లబ్‌లో వివిధ హోదాలలో పదవులు చేసిన తనకు వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు మరింత బాధ్యత పెరిగిందని, వాసవి క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి అధ్యక్షుడిగా శ్రవణ్‌గుప్త



శ్రవణ్‌గుప్తకు నియామకపు ఉత్తర్వు అందజేస్తున్న కిరణ్‌గుప్త

మలక్‌పేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త : ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా మూసారాంబాగ్ కు చెందిన శ్రవణ్‌కుమార్‌గుప్త నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రఅధ్యక్షుడు కిరణ్‌కుమార్‌గుప్త ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్య చైతన్య పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్‌కుమార్ సహాయ సహకారంతో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు : వాసుదేవరెడ్డి

మలక్‌పేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త : రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులను బనాయిస్తుందని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ మద్యం కేసులో ఏ సంబంధం లేని కవితపై బలవంతంగా అభియోగాలు మోపుతున్నారని ఇందులో భాగంగానే సిబిఐ, ఈడి ఐటి కేసులు బనాయించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థలను తమ జేబు సంస్థలుగా వాడుకొని తమ విధానాలను వ్యతిరేకించిన ప్రతి వారిపై ఈ విధంగానే దాడులు చేపడుతుందన్నారు. బిజెపి చేస్తున్న అరాచక పనులను బీఆర్ఎస్ వేదికగా దేశ ప్రజల ముందు ఉంచి వారికి రానున్న సాధారణ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి శంకుస్థాపనలు



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

సరూర్‌నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 44వ డివిజన్, 38వ డివిజన్‌లలో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు డి.ధరంకార్ జ్యోతి కిశోర్, బచ్చనమోని పద్మ నర్సింహ యాదవ్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు 44 డివిజన్‌లోని సర్వోదయ నగర్ కాలనీ సాయిబాబా దేవాలయం సమీపం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అదే విధంగా 38వ డివిజన్‌లోని లక్ష్మీ నర్సింహ స్వామి గుట్టపై నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఇ గోపినాథ్, ఎఇఇ శ్రీనివాస్, కార్పొరేటర్లు అనిల్‌కుమార్ యాదవ్, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, బిజెపి నాయకులు రమేష్, ముఖేష్, గోపిలతోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న రామ్మోహన్‌గౌడ్

వనస్థలిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త : బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎల్‌బి నగర్ బిఆర్ఎస్ ఇంచార్జ్ శ్రీ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీకార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నలను వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా పి.కృష్ణ, గౌరవ అధ్యక్షులుగా నరసింహ, రామాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిచందు, వెంకటేష్, ఉపాధ్యక్షులు జంగయ్యగౌడ్, శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి లక్ష్మాచారి, ట్రెజరర్ డి.శ్రీను, సహాయ కార్యదర్శులు, ఇతర సభ్యులుగా తదితరులు నియమితులయ్యారు.

# లక్ష్మినగర్‌లో ఘనంగా 'కళార్చన'



కళాకారులను సన్మానిస్తున్న నిర్వాహకులు

సైదాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త: నాట్య కళలు మన పౌరాణిక విషయాలను భవిష్యత్తు తరలాకు అందించడంలో తోడ్పడుతాయని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎ.సోమలింగం గౌడ్ అన్నారు. గాయత్రిస్కూల్ ఆఫ్ డాన్స్ అండ్ మ్యూజిక్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన 'కళార్చన' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ వై.ఎస్.ఆర్.మూర్తి సభాధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీణపై చక్కని కృతులతో వేదుల వైష్ణవి అందరిని పరవశింప చేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, ధన్వి కళానిలయం ఫౌండర్ అరుణ, గాయత్రి, సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



మినీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మహమ్మద్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : ఆర్‌కెపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్లో సోమవారం మినీక్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సేవా సంఘం అధ్యక్షుడు ఎస్‌కె మహమ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహమ్మద్ మినీక్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మహమ్మద్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కుమార్, కవిత, శ్యామ్ అబ్రహాం, డేవిడ్, సంజు, అబ్రహాం, ఆనంద్, మారుతి, సంజుకుమార్, పుష్ప, సుశీల్, కౌశల్య, రాజు, అనిల్, రమేష్, బిఎస్‌పి నాయకులు గిరి మహారాజు పాల్గొన్నారు.

# శ్రీరామకాలనీలో కలుషిత జలాలు అరికట్టాలి : ఎం.పరమేశ్వర్‌రెడ్డి



కలుషిత నీటిసరఫరా పరిశీలిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, డిసెంబరు 12 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లో కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయని, వీటిని తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీరామకాలనీలో జలమండలి అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామకాలనీలో పలు ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కలుషిత నీటి సరఫరా అవుతుందని, దీనిని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సత్యనారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవులకు స్మశానవాటిక స్థలం కేటాయించాలి : బన్నాల గీత



మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

ఉప్పల్, డిసెంబరు 12 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని క్రైస్తవులకు స్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి మంత్రి మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్‌కు వినతి పత్రం అందజేసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశానవాటిక లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, స్మశానవాటికకు స్థలం కేటాయించాలని, మాడల్ స్మశానవాటికగా తీర్చిదిద్దాలని సూచించారు. ఉప్పల్‌లో స్థలం కేటాయించే వరకు ఎల్‌బినగర్ లో ఉన్న స్మశానవాటికు అనుమతి ఇచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కె.జగన్, అల్లిబిల్లి మహేందర్, రవీందర్‌గౌడ్, పుష్పరాజ్, శ్యామ్, ఉప్పల్ పాస్టర్స్ అసోసియేషన్ సలహాదారులు రెవ.జి.కె.బాబు, దేవదానం, జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్స్‌ప్లేలో అబ్బురపరిచిన సైన్స్ ఫేర్



సైన్స్ ఫేర్ పరిశీలిస్తున్న ఇన్స్పెక్టర్ రంగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : చైతన్యపురి డివిజన్ గణేష్‌పురికాలనీలోని ప్రిన్స్‌ప్లే స్కూల్‌లో జరిగిన సైన్స్ ఫేర్, మెడికల్ క్యాంప్, ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా చైతన్యపురి పీస్ సబ్ ఇన్స్పెక్టర్ రంగారెడ్డి చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్‌నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక పరిశోధనలకు సంబంధించిన సైన్స్ ఎక్విప్‌మెంట్స్, ఫుడ్‌ఐటమ్స్ పరిశీలించి వారు పిల్లలను అభినందించారు. ఉచిత వైద్య శిబిరంలో వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ స్వరూపారాణి, సుజాత, అశ్విని, మాధవి, నాయకులు జలంధర్, పులి కిరణ్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి: భానుప్రసాద్



ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పిస్తున్న బొద్రమోని భానుప్రసాద్

సరూర్‌నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ బాలాపూర్ మండల కార్యదర్శి బొద్రమోని భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలనీ అదే విధంగా బాలాపూర్ మండలంలోని పేదలకు నివాస స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాలనీ, దళిత బంధును అర్హులందరికీ మంజూరుచేయాలనీ,ధరణి వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలను సరి చేసి రైతుల భూములను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలనీ, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేసి పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆయన ఎమ్మార్వో జనార్ధన్‌రావుకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్మల్‌గూడలోని 80/58లోని సాగు చేసుకుంటున్న రైతులకు కుటుంబానికి 60 గజాల స్థలాన్ని మంజూరు చేసి ఎంసిపిఐయు కార్యాలయానికి వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల యూసీ, సరూర్‌నగర్ మండల కార్యదర్శి సిహెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్ ఆలయ గణనాధుడికి బంగారు నామాలు బహూకరణ



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా గణనాధుడికి బంగారు నామాలను అందజేస్తున్న జంగారెడ్డి

సైదాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలోని గణనాధుడికి దేవాలయ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి రూ.3.51లక్షలతో బంగారు నామాలను చేయించి ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా దేవాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఛైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్ తో పాటు ధర్మకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద వధువులకు ఉప్పల చేయూత



వధువులకు పుస్తె మట్టెలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ఎల్.బి.నగర్, డిసెంబరు 12 ప్రభాతవార్త : నిరుపేద ఇద్దరు వధువులకు ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా చేయూతను అందించారు. తల్లిదండ్రులు లేని పేద ఆడబిడ్డలకు సోమవారం నాగోల్‌లోని ఉప్పల నివాసంలో మంగళసూత్రం, మెట్టెలు, చీరె, గాజులను కానుకగా అందజేశారు. చేర్యాల లింగాపురం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని గద్దల అంజలి, రాక స్రవంతి నిరుపేద కుటుంబాలకి చెందిన వధువులకు ఉప్పల శ్రీనివాస్ అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఇద్దరు వధువులతోపాటు సతీష్, భాస్కర్ పాల్గొన్నారు.

# ఎస్‌బిహెచ్ సి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ అరుణ



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఎస్‌బిహెచ్ సి కాలనీలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి సోమవారం అధికారులతో కలిసి పర్యటించారు. ధ్వంసమైన మ్యాన్‌హోల్స్, పారిశుధ్య నిర్వాహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వాహణ సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శ్రవణ్, శ్రీనివాస్, నర్సింహా, సలాఉద్దీన్ పాల్గొన్నారు.

# సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : కార్పొరేటర్ అరుణ



సమస్యను తెలుసుకుంటున్న కార్పొరేటర్ చింతల అరుణ

ఎల్.బి.నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జలమండలి అధికారులు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ సూచించారు. నాగోల్ డివిజన్ సాయిసప్తగిరికాలనీలో జలమండలి మేనేజర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి సోమవారం కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వైఎల్ఎన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీను, మన్నెం అరుణ, రాఘవ చారి తదితరులు పాల్గొన్నారు.

# శివసాయి కాలనీలో ఘనంగా గణపతి హోమం

సరూర్‌నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీనీలకంఠేశ్వరస్వామి సమేత శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో సంకటహరచతుర్థి సందర్భంగా లక్ష్మీ గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి, కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణారావు, వెంకట రమణ, అన్నాజీరావుల ఆధ్వర్యంలో రుత్వికులు మధుసూదనాచారి, కరుణాకర్, ప్రధాన అర్చకులు వడ్లమాని లక్ష్మీ గణపతిరావులు భక్తి శ్రద్ధలతో గణపతి హోమం, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# అల్కాపురి చౌరస్తాలో సిగ్నల్ ఫ్రీ చేయాలి: కార్పొరేటర్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త : అల్కాపురి చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్‌ని బంద్ చేసి సిగ్నల్ ఫ్రీ వ్యవస్థని ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ ఏసీపీ అంజయ్య, సీఐ వెంకటేశ్వర్లును నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ అల్కాపురి చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ వలన వాహనాల రద్దీతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సిగ్నల్ ఫ్రీ వ్యవస్థతో ప్రయాణికులు త్వరగా తమ గమ్యాన్ని చేరుకుంటారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఐలయ్య, రాఘవచారి, నాగరాజు పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజనంపై బిజెపి నేతల రాజకీయం : మేయర్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్

సరూర్‌నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మీర్‌పేట్ సిర్లా హిల్స్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన విషయంలో బిజెపి నాయకులు రాజకీయం చేస్తున్నారని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డిలు ఆరోపించారు. పాఠశాలలో పురుగులతో కూడిన నాసిరకం భోజన విషయమై జరుగుతున్న ప్రచారంపై నిజ నిర్ధారణ కోసం కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల బృందం పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బందితో మాట్లాడి ఆ తర్వాత వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారనీ అయితే రాజకీయ దురుద్దేశ్యంతో బిజెపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులను అడ్డంపెట్టుకొని చేస్తున్న రాజకీయాలు మానుకోవాలనీ ఏమైనా ఉంటే ప్రజా క్షేత్రంలో చేసుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉయ్యాల నవీన్‌గౌడ్, ఏనుగుల అనిల్ యాదవ్, నాయకులు తీగల సాయినాథ్‌రెడ్డి, రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి కృషి : అబ్రార్



మోడ్రన్ లైటింగ్ నిర్వహణ పనులను పరిశీలిస్తున్న అబ్రార్

మలక్‌పేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త : అజంపుర డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధికి కృషి చేస్తామని డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. డివిజన్‌లోని దూద్‌ఖాన్ గ్రౌండ్, టార్జన్ గ్రౌండ్స్‌లో అధునాతన లైట్ల ఏర్పాటు నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. అదే విధంగా కమల్ నగర్‌లో నూతన వాటర్‌ట్యాంక్ ఏర్పాటు చేయడంతోపాటు బోర్‌వెల్ మరమ్మతు పనులనుపర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడడం జరిగిందన్నారు. ప్రతినిత్యం డివిజన్‌లో పాదయాత్రలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

# పోలీసు ఉద్యోగాల సాధన కోసం సిద్ధం అవుతున్న అభ్యర్థులకు జాగింగ్ ట్రాక్స్ సూట్ల అందజేత



యువతీ యువకులకు జాగింగ్ ట్రాక్స్‌ను అందజేస్తున్న అందెల

సరూర్‌నగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: పోలీసు ఉద్యోగాల సాధనకోసం సిద్ధమవుతున్న యువతీ యువకులకు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ జాగింగ్ ట్రాక్స్‌ను ఉచితంగా అందజేశారు. సోమవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ సంద చెరువు వద్ద వాకింగ్, జాగింగ్, వ్యాయామం చేస్తూ ఫిట్‌నెస్ కోసం సిద్ధమవుతున్న పోలీసు ఉద్యోగ అభ్యర్థులను అందెల కలిసారు. ఈ సందర్భంగా ఎస్‌వైఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అభ్యర్థులందరికీ స్పోర్ట్స్ ట్రాక్ సూట్ (టీ షర్ట్స్, పాయింట్స్) అందజేసి పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ ఉద్యోగి తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు సూల ప్రభాకర్, నర్సింహ యాదవ్, విక్కీ సాగర్, రాజశేఖర్, రమేష్ ముదిరాజ్, కాశీరాం, జగన్ ముదిరాజ్, రాజేష్‌రెడ్డి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో సమస్యల పరిష్కారానికి కృషి : రాగుల



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ రాగుల తదితరులు

వనస్థలిపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త : వనస్థలిపురం డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషిచేస్తానని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా డివిజన్ పరిధిలోని వనస్థలి హిల్స్, క్రాంతి హిల్స్ కాలనీలలో సోమవారం ఉదయం అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ బిటి రోడ్డు సమస్య, వీధి దీపాల సమస్యలకు సంబంధిత అధికారులైన డిఇ రఫీ, ఎఇ ప్రజ్ఞ, వాటర్‌వర్క్స్ మేనేజర్ సాయి శ్రీనివాస్‌తో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని, కాలనీలలో సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని కాలనీవాసులకు సూచించారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాటం క్రాంతిగౌడ్, సంక్షేమ సంఘం నాయకులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్, రంగారావు, మిట్టా రామ్మోహన్, విజయ్‌కుమార్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.